RNI REG.NO. TELTEL/2021/83468

రిపబ్లిక్ హిందుస్థాన

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక:237 | Simultaneously published from Adilabad , Asifabad & Hyderabad. | శుక్రవారం 28-03- 2025 | పేజీలు: 4 | వెల: రూ.3.00

COMBO OFFER
Two Websites at Just ₹9900/-
• Responsive website
• CMS E-PAPER + MAIN WEBSITE
• AI AUTOMATIC CONTENT WRITER (NEWS + OTHERS CONTENT)
• EARN MONEY WITH GOOGLE ADSENSE
at Just ₹9900/-
8985614333
Powered by: WEB39.IN

'యుద్ధాన్ని ఆపండి'

గాజా వీధులో ప్రజాందోళన

గాజా : ఇజ్రాయిల్ దురాక్రమణ మళ్లీ తీవ్రమవుతున్న గాజాలో యుద్ధాన్ని ముగించాలని డిమాండ్ చేస్తూ ప్రజలు వీధుల్లోకి వచ్చారు. ఉత్తర గాజాలోని బీట్ లాహియాలో వందలాది మంది నిరసన తెలుపుతున్న వీడియో వైరల్ అవుతుంది. నిరసనకారులు హమాస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. "యుద్ధాన్ని ఆపండి.. మాకు ఆహారం కావాలి.. మాకు శాంతి కావాలి.. హమాస్ నుండి బయటపడండి.. మా పిల్లల రక్తం విలువైనది" వంటి నినాదాలను లేవనెత్తారు. బాంబు దాడులు, హత్యలు, పారిపోయే జీవితంతో తాము విసిగిపోయామని నిరసనకారులు చెప్పారు.

బంగ్లాదేశ్ తో బంధాలు బలహీనపడిన వేళ... మహమ్మద్ యూనస్ కు మోదీ లేఖ

2వ పేజీలో...

- నిన్న 53వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకున్న బంగ్లాదేశ్
- యూనస్ కు, బంగ్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన మోదీ
- ఇరు దేశాల సంబంధాలను ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామన్న ప్రధాని

ఢిల్లీ,: రాజకీయ అస్థిరతతో అట్టుడుకుతున్న బంగ్లాదేశ్ నిన్న 53వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంది. ఈ సందర్భంగా ఆ దేశ తాత్కాలిక ప్రధాని మహమ్మద్ యూనస్ కు భారత ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. బంగ్లాదేశ్ జాతీయ దినోత్సవం సందర్భంగా మీకు, బంగ్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతున్నానని లేఖలో మోదీ పేర్కొన్నారు. ఈరోజు మన రెండు దేశాల ద్వైపాక్షిక భాగస్వామ్యానికి పునాది పడిన రోజు అని చెప్పారు. మన త్యాగాలు, ఉమ్మడి చరిత్రకు ఈరోజు నిదర్శనమని అన్నారు. బంగ్లా విముక్తి యుద్ధం ఇరు దేశాల సంబంధాలకు మార్గదర్శకంగా కొనసాగుతోందని చెప్పారు.

అసెంబ్లీలో కాగ్ నివేదికను ప్రవేశపెట్టిన ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క

బడ్జెట్ వివరాలను వివరించిన సర్కార్

హైదరాబాద్, మార్చి27 : అసెంబ్లీ సమావేశాల్లో చివరిరోజు రేవంత్ రెడ్డి సర్కారు గురువారం కాగ్ నివేదికను ప్రవేశపెట్టింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫైనాన్స్ అకౌంట్స్, అప్రోప్రియేషన్ అకౌంట్స్‌పై కాగ్ నివేదిక సమర్పించగా దానిని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఇందులో 2023-24 బడ్జెట్ అంచనా రూ.2,77,690 కోట్లు కాగా, చేసిన వ్యయం రూ.2,19,307 కోట్లుగా చెప్పారు. గత ఐదేళ్లలో 4లక్షల 3వేల 664 కోట్ల అప్పులు చేసినట్టు సదరు కాగ్ రిపోర్టులో వెల్లడైంది. 2023-24 ఏడాదిలో పబ్లిక్ మార్కెట్ నుంచి రూ. 49,618 కోట్ల అప్పులు తీసుకున్నట్టు కాగ్ పేర్కొంది.

పదో తరగతి పేపర్ లీకేజీపై విద్యార్థి పిటిషన్

వచ్చేనెల 7న కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశం

నల్గొండ, మార్చి27 : నకిరేకల్ టెన్త్ పేపర్ లీకేజీ వ్యవహారంలో విద్యార్థిని కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తన డిబార్‌ను రద్దు చేసి పరీక్షలు రాసేందుకు అనుమతి ఇవ్వాలని లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. విద్యాశాఖ సెక్రటరీ, బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సెక్రెటరీ, నల్గొండ డీఈవో, ఎంఈవో, నకిరేకల్ పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్‌లను ప్రతివాదులుగా విద్యార్థిని పేర్కొంది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 7న కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు ఆదేశాలు జారీ చేసింది. కాగా నల్గొండ జిల్లా శాలిగౌరారానికి చెందిన విద్యార్థిని టెన్త్ పేపర్ లీకేజీలో వ్యవహారంలో డిబార్ అయింది. దీంతో ఆమె హైకోర్టును ఆశ్రయించింది. పదవ తరగతి పరీక్ష పేపర్ లీకేజీ ఘటన రాజకీయ దుమారం రేపుతోంది. ఈ వ్యవహారానికి సంబంధించి నకిరేకల్ పోలీస్‌స్టేసన్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసు నమోదు అయ్యింది. పది పరీక్షలో మాస్ కాపీయింగ్ నిందితులతో మున్సిపల్ చైర్మన్‌కు సంబంధాలు ఉన్నాయంటూ కేటీఆర్ ట్వీట్ చేశా రు. దీంతో కేటీఆర్ ట్వీట్‌పై నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రజిత, శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమపై తప్పుడు ఆరోపణలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు నమోదు అయ్యాయి. కాంగ్రెస్ నాయకుడు ఉగ్గడి శ్రీనివాస్ కూడా సోషల్ మీడియాపై ఫిర్యాదు చేశారు.

డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేసే కుట్ర

హైదరాబాద్,మార్చి27 : డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేయాలన్న కుట్రలో కేంద్రం ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు ఇందుకు దోహదపడుతోందన్నారు. దీనిని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, కేవలం రాష్ట్రం యూనిట్‌గా మాత్రమే సీట్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ..జనాభా ప్రాతిపదికన నియోజక వర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయి. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల్ర ప్రాతినిధ్యం 24 శాతం 19 శాతానికి పడిపోయే ప్రమాదం ఉందన్నారు. దక్షిణాది రాష్ట్రాలను నియంత్రించడానికి నియోజకవర్గాల పునర్విభజనను కేంద్రం వినియోగించుకుంటోంది. రాజకీయాలకు అతీతంగా దీనిపై ఒకే మాటపై నిలబడి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి. అందుకే ఇవాళ సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టాం అని సీఎం పేర్కొన్నారు.

- జనాభా ప్రాతిపదికన అంగీకరించే ప్రసక్తి లేదు
- 24 నుంచి 19 శాతానికి పడిపోనున్న దక్షిణాది ప్రాతినిధ్యం
- 11 ఏళ్లయినా ఎపి విభజన మేరకు పెరగని అసెంబ్లీ సీట్లు
- కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానంలో సిఎం రేవంత్

దంచికొడుతున్న ఎండలు

హైదరాబాద్,మార్చి27 : తెలంగాణలో ఎండలు మండుతు న్నాయి. ఇటీవల ద్రోణి కారణంగా రెండుమూడురోజులు వర్షాలు కురవడంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ప్రస్తుతం వర్షాలు తగ్గడంతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రాబోయే నాలుగు రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. పగటి ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు ఆరెంజ్. మిగతా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. నిన్న ఉమ్మడి నిజామాబాద్ అధికంగా 40.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక రాష్ట్రంలో పొడి వాతవరణం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలో రోజురోజుకూ ఎండలు పెరుగుతుండడంతో జనం ఉక్కపోతతో అల్లాడుతున్నారు. ఎండలతో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

2వ పేజీలో...

అవయవదానంతో ఎందరి జీవితాల్లో వెలుగులు మాజీమంత్రి కేటీఆర్

హైదరాబాద్,మార్చి27 : అవయవదానంతో ఎందరో జీవితాలతో వెలుగు నింపవచ్చునని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. పిల్లలకు అవయవదానంపై చిన్ననాటి నుంచే అవగాహన కల్పించడంతోపాటు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తే రాబోయే కాలంలో మంచిఫలితాలు వస్తాయని ఆయన అన్నారు.

స్టాలిన్ బుట్టలో పడి కేంద్రంపై నిందలు

డీలిమిటేషన్ తీర్మానాన్ని వ్యతిరేకించిన బిజెపి

హైదరాబాద్,మార్చి27 :అసెంబ్లీలో డీ లిమిటేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బిజెపి వ్యిరేకించింది. ఈ తీర్మానంపై బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ స్పందించారు. శాసన సభలో ముఖ్యమంత్రి నియోజకవర్గాల పునర్విభజనపై తీర్మానం ప్రవేశ పెట్టాడు.. దాని పై చర్చ చేస్తాం అంటే అవకాశం ఇవ్వడం లేదు.. డీ లిమిటేషన్ పై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పోరాటం చేస్తామని అంటున్నారు..

సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హెచ్‌సీయూసీ భూముల వేలాన్ని విరమించుకోవాలని సూచన

హైదరాబాద్,మార్చి27 : హెచ్‌సీయూ వద్ద ప్రభుత్వానికి దక్కిన 400 ఎకరాల భూమిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. ఈ భూములను వేలం వేయొద్దని సూచించారు. హెచ్‌సీయూలో 400 ఎకరాల భూముల వేలాన్ని విరమించుకోవాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు. గతంలో ప్రభుత్వ భూముల విక్రయాన్ని రేవంత్ రెడ్డి వ్యతిరేకించారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి ప్రభుత్వం భూమి అని దీనికి హెచ్‌సీయూకి సంబంధం లేదని మంత్రి శ్రీధర్‌బాబు అసెంబ్లీలో ప్రకటించారు. ఈ భూమిలో ఎలాంటి బఫెలో లేక్ , పికాక్ లేక్ లాంటివి లేవని స్పష్టం చేశారు.

అమెరికా ఆటో టారిఫ్‌లు మా దేశంపై ప్రత్యక్ష దాడి



టొరంటో : అమెరికా ఆటోలపై విధించిన టారిఫ్‌లపై కెనడా ధ్వజమెత్తింది. ఈ టారిఫ్‌లు తమ దేశంపై ప్రత్యక్ష దాడిగా అభివర్ణించింది. "అమెరికా టారిఫ్‌లు మా దేశంపై ప్రత్యక్ష దాడి, మా కార్మికులను రక్షించుకుంటాం, మా కంపెనీలను రక్షించుకుంటాం, మా దేశాన్ని రక్షించుకుంటాం" అని ప్రధాని మార్క్ కార్నీ పేర్కొన్నారు. అయితే ప్రతీకార చర్యలకు ముందు ట్రంప్ ఉత్తర్వులను పరిశీలించాల్సివుందని అన్నారు. ఇది అన్యాయమని దుయ్యబట్టారు. మందస్తుగా 1.4 బిలియన్ డాలర్ల 'వ్యూహాత్మక ప్రతిస్పందన నిధి'ని ప్రకటించారు. ఈ నిధి ట్రంప్ విధించే సుంకాల వలన ప్రభావితమైన కెనడా ఆటో ఉద్యోగాలను కాపాడుతుందని అన్నారు. ఆటోలు కెనడా రెండవ అతిపెద్ద ఎగుమతిగా ఉన్నాయని, ఈ పరిశ్రమలతో 1,25,000 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తుండగా, సుమారు 5,00,000 మందికి సంబంధిత పరిశ్రమలలో పరోక్షంగా ఉపాధి కలుగుతోందని అన్నారు. కెనడా ప్రభుత్వం ఆటో కార్మికులకు అండగా ఉంటుందని అన్నారు.

అమెరికా సంబంధాలపై ప్రత్యేక కేబినెట్ గురువారం సమావేశం కానుంది. ఈ కమిటీకి అధ్యక్షత వహించేందుకు ఎన్నికల ప్రచారాన్ని వీడి తాను ఒట్టావాకు వెళ్లనున్నానని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బుధవారం ఆటో దిగుమతులపై 25 శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇవి శాశ్వతమని అన్నారు. ట్రంప్ గతంలోనూ మెక్సికో , కెనడాల నుండి దిగుమతులపై అమెరికా వాహన తయారీదారులకు కొత్త సుంకాలపై ఒక నెల మినహాయింపు ఇచ్చిన సంగతి తెలిసిందే. రెండవసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ టారిఫ్‌లతో ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యయుద్ధానికి తెరతీశారు. పొరుగు దేశాలపై కొత్త సుంకాలు విధిస్తూ అనిశ్చితిని పెంచుతూనే ఉన్నారు.

అసెంబ్లీలో కాగ్ నివేదికను ప్రవేశపెట్టిన ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క

గత ఏడాది కాలంలో 200 శాతం పరిధి పెరిగినట్లు తెలిపింది. పలు కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పు రూ.2 లక్షల 20 వేల కోట్లని వెల్లడించింది. వేతనాల కోసం రూ.26,981 కోట్లు ఖర్చు చేసినట్టు కాగ్ రిపోర్ట్‌లో వెల్లడైంది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45% సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు రూ49,977 కోట్లుని స్పష్టం చేసింది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45% సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు రూ49,977 కోట్లుని స్పష్టం చేసింది. 2023-24లో స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు రూ.76,776 కోట్లు చెల్లింపులు జరిగాయని, 11% పెరుగుదల స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ప్రభుత్వం నిధుల పెంపుదలగా చెప్పింది. 2022-24లో ప్రభుత్వం తీసుకున్న అప్పు రూ.53,144 కోట్లుగా కాగ్ వెల్లడించింది. బడ్జెట్ అంచనాలో 79 శాతం వ్యయం అయిందని, ఆమోదం పొందిన బడ్జెట్ కంటే అదనంగా అంచనాల్లో 33 శాతం ఖర్చు కాగా, ఇది రూ.1,11,477 కోట్లుగా కాగ్ నివేదికలో వెల్లడైంది.

రైతువారిదిని ప్రారంభించిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి

కరీంనగర్, : సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన పంటలు ఆరోగ్యకరమైనవని పోషకాలిస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు వారిది కేంద్రాన్ని నిర్వాహకులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా జీవించాలని అనుకుంటున్నాడని ఆరోగ్యకరమైన వాతావరణ కల్పనకై కృషి చేస్తున్నారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని అన్నారు. దేశ విదేశాల్లో సైతం ప్రజలందరూ ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కోరుకుంటున్నారని ఆరోగ్యకరమైన వాతావరణం సృష్టించాలంటే కాలుష్య నివారణ జరగాలని సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన పలు పంటలను వినియోగించాలని తద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు. నేటికీ మన భారతదేశంలో పలు గ్రామాలలో, పట్టణాలలో మహానగరాల సైతం సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన పంటలను వినియోగించడం చాలా మంచి పరిణామమని ఈ ప్రక్రియ అనేది దేశవ్యాప్తంగా కొనసాగించినట్లయితే రైతులకు వెన్నుదన్నుగా నిలిచిన వారవతామని రైతాంగానికి చేయూతనిచ్చిన వారంతామని చెప్పారు . రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సైతం సేంద్రియ ఆహారానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ సేంద్రియ ఆహారం పట్ల విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ అవకాశాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు రాష్ట్ర, కేంద్ర స్థాయిలో ప్రత్యేక కమిషన్లు ఉన్నాయని వీటి ద్వారా సేంద్రీయ ఎరువుల ద్వారా పండించే పంటలకు రైతుల్లో విశ్వాసం నింపుతున్నారని చెప్పారు. దేశ విదేశాల్లో సైతం సేంద్రియ ఆహారానికి చాలా ఉత్సాహం చూపెడుతున్నారని, ఖరీదైనప్పటికీ ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని చెప్పారు. ప్రజలందరూ సేంద్రియ ఆహారాన్ని అలవాటుగా చేసుకోవాలని ముఖ్యంగా మిల్లెట్స్ చాలా క్రేజ్ ఉందని ఈ మిల్లెట్స్ ద్వారా చాలామందికి రోగ నిరోధక శక్తి పెంపొందించడమే కాకుండా మన ఆయుష్షును సైతం ప్రభావితం చేస్తున్నదని చెప్పారు. ప్రారంభోత్సవ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉత్పత్తులను పరిశీలించి హర్షం వ్యక్తం చేస్తూ ప్రాచీన పద్ధతుల ద్వారా తయారు చేయడం హర్షించదగ్గ విషయమని నేటి తరానికి ఇవి ఆదర్శంగా నిలుస్తాయని చెప్పారు. స్టాల్ నిర్వాహకులు, ప్రముఖ సామాజిక కార్యకర్త నాగి శేఖర్ శ్రేయోభిలాషులు సిబ్బంది పాల్గొన్నారు

మృతదేహాల గుర్తించటానికి టన్నెల్‌లోపలికి వెళ్లిన క్యాడవర్‌డాగ్స్

మహబూబ్‌నగర్,మార్చి27 : దోమలపెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో క్యాడవర్ డాగ్స్ మృతదేహాల ఆచూకీని గుర్తించడానికి మరోసారి లోపలికి వెళ్లాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం నేపథ్యంలో సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటిని నియమించింది. ఆయన ఇక్కడనే ఉంటూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు ఆయన సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 34 రోజులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయక బృందాలు నిరంతరాయంగా కృషి చేస్తున్నాయని, రోజుకు మూడు షిఫ్టులుగా 600 మంది సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని వెల్లడించారు. సహాయక బృందాల మధ్య సమన్వయంతో టన్నెల్‌లో ఉన్న మట్టి, టీబీఎం భాగాలు, ఊట నీటిని తొలగిస్తూ సహాయ చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. వెలువడిన వ్యర్థ పదార్థాలను లోకో ట్రైన్ ద్వారా తరలించడంతో పాటు, అధిక సామర్థ్యం గల పంపుల ద్వారా నీటిని బయటకు పంపిస్తున్నట్లు వివరించారు. సహాయక సిబ్బందికి అవసరమైన ఆహారం, వసతి, ఆరోగ్య సదుపాయాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు కేరళకు చెందిన ప్రత్యేక శిక్షణ పొందిన క్యాడవర్ డాగ్స్‌ను గురువారం ఉదయం 11 గంటలకు టన్నెల్‌లోకి పంపినట్లు శివశంకర్ వెల్లడించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ అధికారి వికాస్ సింగ్, మేజర్ డాక్టర్ విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, ఎన్‌డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కిరణ్ కుమార్, ఎస్‌డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే అధికారి ఎన్.చంద్ర, హైడ్రా అధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధులు, ర్యాట్ హెూల్ మైనర్స్ ప్రతినిధి ఫిరోజ్ ఖురేషి, క్యాడవర్ డాగ్ ప్రతినిధి బృందం తదితరులు పాల్గొన్నారు.

డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేసే కుట్ర

మొదటిపేజీ తరువాయి...

డీలిమిటేషన్ వల్ల జనాభా నియంత్రణ శాపం కాకూడదన్నారు. డీలిమిటేషన్ వల్ల జనాభాను నియంత్రించిన రాష్ట్రాలు నష్టపోకూడదని, ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలన్నారు. పునర్విభజనకు జనాభా ఒక్కటే ప్రామాణికం కాకూడదని, రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని నియోజకవర్గ పునర్విభజన చేయాలన్నారు. అన్ని పార్టీలతో సంప్రదింపుల తర్వాతనే లోక్‌సభ సీట్ల పునర్విభజన చేయాలని సీఎం పేర్కొన్నారు. పునర్విభజన పారదర్శనకంగా జరగాలి. జనాభా నియంత్రణ శాపం కాకూడదు. జనాభా వాటా తగ్గిన రాష్ట్రాలు నష్టపోకూడదని అన్నారు.. దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజపేయి కూడా పునర్విభన 25 ఏండ్లు వాయిదా వేశారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలనే ఆలోచన సరికాదు. కేంద్రమే నిర్ణయం తీసుకోలేదని కేంద్ర మంత్రి అంటున్నారు. కేంద్రానికి తెలంగాణసభ నుండి తీర్మానం చేసి పంపాలని నిర్ణయం తీసుకున్నామని శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ మద్దతు తెలపాలని అన్నారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే రాష్ట్రాల మధ్య సుహృద్భావ వాతావరణం చెడిపోతుందని ఆనాడు ఇందిరా గాంధీ భావించారు. అందుకే చట్టాన్ని సవరించి పునర్విభజన చేశారు. ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన అంశం మళ్లీ చర్చకు రావడంతో దక్షిణాదిలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని సిఎం రేవంత్ అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరిగేలా కేంద్రం వ్యవహరిస్తే ఖచ్చితంగా మనం ఎదుర్కోవాలి. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను పకడ్బందీగా అమలు చేశాయి. ఇకపోతే ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణలో నియోజకవర్గాలను పునర్విభజన చేయాలి. కానీ కేంద్ర ప్రభుత్వం మనపై వివక్ష చూపుతోందని 11 ఏళ్లుగా ఈ అంశాన్ని తొక్కిపెట్టిందని అన్నారు. 2026 జనాభా లెక్కింపు తర్వాతే చేపడతామని ఆనాడు పార్లమెంట్లో తాను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. జమ్మూ కాశ్మీర్లో రాజ్యాంగాన్ని సవరించి 2011 జనభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను 83 నుంచి 90కి పెంచారు. సిక్కింలో 2018లో కేబినెట్ రిజల్యూషన్ పాస్ చేసి ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన పక్రియ కొనసాగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ విధానాలను ప్రజల ముందుంచేందుకే సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టామని సిఎం అన్నారు. రాజకీయాలకు అతీతంగా పునర్విభజనపై కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదిద్దాం. అవసరమైతే పోరాటబాట పడుదాం. త్వరలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి, కెకెల ఆధ్వర్యంలో అన్ని పార్టీలతో సమావేశం నిర్వహిస్తాం. ఈ సమావేశానికి అందరూ రావాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. నిజానికి డీలిమిటేషన్‌పై గందరగోళం నెలకొందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ డీలిమిటేషన్‌పై సమావేశం ఏర్పాటు- చేశామని వివరించారు. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించ బోమని తీర్మానం చేశామని, జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను దివంగత ప్రధాని వాజ్‌పేయీ కూడా వ్యతిరేకించారని గుర్తు చేశారు. డీలిమిటేషన్‌పై కేంద్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదని కొందరు అంటున్నారని, జనాభా నియంత్రణపై కేంద్ర ఆదేశాలను దక్షిణాది రాష్ట్రాలుపాటించాయని, ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను నియంత్రించలేదన్నారు. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా అందరూ ఒకే మాటపై ఉండాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలి. అసెంబ్లీ నియోజకవర్గాలను 153కు పెంచాలి. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను పెంచాలి. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్వి భజనను అంగీకరించబోమని తీర్మానం చేశారు. జనాభా ఆధారంగా చేసే డీలిమిటేషన్‌ను వాజ్‌పేయీ కూడా వ్యతిరేకించారు. 24 శాతం ప్రాతినిధ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు కేంద్రానికి 36 శాతం పన్నులు కడుతున్నాయి. కేంద్రం నుంచి దక్షిణాది రాష్ట్రాలకు చాలా తక్కువ వస్తున్నాయి. ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్‌కు మాత్రం కేంద్రం పన్నుల్లో ఎక్కువ వాటా ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు.

విద్యుత్ ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేయాలి

నేడు విద్యుత్ కార్యాలయా వద్ద ధర్నాలకు సిపిఎం పిలుపు

విజయనగరం,మార్చి27 : సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విద్యుత్ ట్రూఆప్ చార్జీలు రద్దు చేయాలని, ఆదానితో చేసుకున్న సేకి విద్యుత్ ఒప్పందం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 28న విద్యుత్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు పిలుపునిచ్చారు. విద్యుత్ సాకులు పుస్తకం విజయనగరం కోట వద్ద కార్మికులుతో కలిసి గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఎటు-వంటి విద్యుత్ చార్జీలు పెంచమని చెపుతూనె ట్రూఆప్ చార్జీలు, పేరుతో ఇప్పటికే 17 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారాలు వేసింది మరల ఇప్పుడు సేకి ఒప్పందం ప్రకారం విద్యుత్ భారాలు ప్రజలపై వేయడం దుర్మార్గం అని తక్షణమే సేకి ఒప్పందం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ట్రూఆప్ చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేదంటే మరో విద్యుత్ ప్రజా పోరాటం గా మారుతుందని హెచ్చరించారు. రేపు విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేస్త్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

స్టాలిన్ బుట్టలో పడి కేంద్రంపై నిందలు

ఇప్పుడు కొత్తగా కలవడం ఏంటి..? కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎప్పుడో కలిసిపోయాయి.. మొన్న చెన్నైలో ఇరు పార్టీలు వెళ్లి స్టాలిన్ వీపు గోకి వచ్చారు.. స్టాలిన్‌కు వీపు దురద పెట్టడానికి కారణం ఉంది.. వచ్చే కొద్ది రోజుల్లో అక్కడ అసెంబ్లీ ఎన్నికలు రాబోతున్నాయి. కాబట్టి స్టాలిన్ డీ లిమిటేషన్ పై చర్చ పెట్టాడు.. కానీ మన రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉంటే ఇక్కడ పని చేయడం మానేసి స్టాలిన్ వీపు గోకడానికి వెళ్ళారు.. డీ లిమిటేషన్ ఎవరికీ తెలియకుండా ఏమైనా చాటుగా చేస్తారా? డీ లిమిటేషన్ వల్ల ఏదో నష్టం జరగబోతున్నట్లు ప్రచారం చేస్తున్నారు.. వారి పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతని పక్కదారి పట్టించేందుకు మోడీపై విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారు.. బీజేపీకి దేశంలోని అన్ని ప్రాంతాలు సమానమే.. అన్ని ప్రాంతాల్లో ప్రజలు మాకు సమానమే.. ఎక్కడా కూడా ఎలాంటి నష్టం ఉండబోదని కేంద్ర మంత్రులు బహిరంగంగా చెబుతున్నారు.. జిల్లాలను విభజించిన విషయం బీఆర్ఎస్ మరిచి పోయిందని పాయల్ శంకర్ స్పష్టం చేశారు. మిగతా బీజేపీ ఎమ్మెల్యేలు సైతం ఈ తీర్మానాన్ని వ్యతిరేకించారు.

అవయవదానంతో ఎందరి జీవితాల్లో వెలుగులు

మొదటిపేజీ తరువాయి...

అవయవదానానికి తాను సిద్ధంగా ఉన్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శాసనసభలో అవయవదానం బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ శాసనసభలో ప్రవేశపెట్టారు. బిల్లుపై జరిగిన చర్చలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవయవ దానానికి తాను సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. ప్రజాప్రతినిధులు అందరికీ ఆదర్శంగా ఉండాలన్నారు. నియోజకవర్గాల్లోనూ అవయవదానంపై చైతన్యం తేవాలని చెప్పారు. ప్రజలకు అవయవదానంపై అవగాహన కల్పించాలని తెలిపారు. సభ్యులు ముందుకు వస్తే అసెంబ్లీలోనే సంతకాలు చేద్దామన్నారు. అవయవదానంపై మొదటి సంతకం తానే చేస్తానని వెల్లడించారు. అవయవదానం గొప్ప మానవీయ చర్య అని, మరింత మందికి జీవితాన్నిస్తుందని పేర్కొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి...

రాతి నిర్మాణాలు, పుట్టగొడుగు ఆకారపు అపురూపమైన రాయిని గ్రీన్ జోన్‌గా ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా బడ్జెట్ డిస్కషన్ సందర్భంగా ఈ గచ్చిబౌలిలో వివాదాస్పద భూమిపై మాట్లాడారు. అక్కడ ఐటీ, ఇతర పరిశ్రమలు వచ్చేలా చేస్తున్నామని తెలిపారు. అక్కడ రిజర్వ్? ఫారెస్ట్ లేదని జింకలు, పులులు, సింహాలు లేవని తెలిపారు. కానీ అక్కడ కొన్ని గుంట నక్కలు చేరి ఇలా ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. దానిని డెవలప్‌మెంట్‌కు వాడుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. గుట్టుగా ఎవరికీ కట్టబెట్టలేదని ఓపెన్ ఆక్షన్ ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులు వచ్చేలా చేస్తున్నామని వివరించారు. యూనివర్సిటీ పిల్లలను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధికి సంబంధించి విషయాల్లోభూసేకరణ చేస్తే అడ్డంకులుసృష్టించొద్దని సూచించారు.

మహమ్మద్ యూనస్ కు మోదీ లేఖ

మొదటిపేజీ తరువాయి...

ఇరు దేశాల ప్రయోజనాలు, ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని మన సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు భారత్ కట్టుబడి ఉందని మోదీ తెలిపారు. బంగ్లాదేశ్ లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనల నేపథ్యంలో ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా పదవికి రాజీనామా చేసి... భారత్ కు వచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమె భారత్ లో ఆశ్రయం పొందుతున్నారు. మహమ్మద్ యూనస్ నేతృత్వంలో అక్కడ తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. ఆ దేశంలో హిందువులు, మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయి. దీనిపై భారత్ ఎప్పటికప్పుడు ఆందోళన వ్యక్తం చేస్తూ వచ్చింది. ఈ క్రమంలో ఇరు దేశాల మధ్య బంధాలు బలహీనపడ్డాయి. హసీనాను బంగ్లాదేశ్ కు అప్పగించాలని ఆ దేశం కోరినప్పటికీ భారత్ స్పందించలేదు. మరోవైపు భారత్-బంగ్లాదేశ్ మధ్య సత్సంబంధాలను కొనసాగించాలని ఇరు దేశాలు చెపుతూ వస్తున్నాయి. ఇటీవల మహమ్మద్ యూనస్ మాట్లాడుతూ... ఇరు దేశాల మధ్య సంబంధాలు బలంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇంకోవైపు ఏప్రిల్ 3, 4 తేదీల్లో థాయ్ లాండ్ లో 'బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్' (బిమ్ స్టెక్) కూటమి సదస్సు జరగనుంది. ఈ సమావేశాల సందర్భంగా మోదీ, మహమ్మద్ యూనస్ ల మధ్య ద్వైపాక్షిక భేటీ జరుగుతుందనే వార్తలు వచ్చినప్పటికీ... వీరి మధ్య సమావేశం జరిగే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని భారత అధికారులు అభిప్రాయపడుతున్నారు.

'యుద్ధాన్ని ఆపండి'

మొదటిపేజీ తరువాయి...

ఈ నిరసన ఇజ్రాయిల్, హమాస్, పాలస్తీనా అథారిటీ మరియు చర్చలకు మధ్యవర్తిత్వం వహిస్తున్న అరబ్ దేశాలకు వ్యతిరేకంగా జరిగింది. టెల్ అవీవ్‌తో సహా ఇజ్రాయిల్‌లో, ప్రభుత్వం మరియు ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు గాజాపై వైఖరికి వ్యతిరేకంగా తరచుగా నిరసనలు జరుగుతున్నాయి. దాడిని తీవ్రతరం చేస్తున్నప్పుడు గాజాలోని జైటౌన్, టెల్ అల్ హవా వంటి ప్రాంతాల ప్రజలను ఖాళీ చేయమని ఇజ్రాయిల్ సైన్యం కోరింది. ఈ ప్రాంతం నుండి సైన్యంపై క్షిపణి దాడి జరిగిందని, ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటించారు. మిగిలిన 59 మంది బందీలను హమాస్ విడుదల చేసే వరకు దాడి కొనసాగుతుందని ఇజ్రాయిల్ హెచ్చరించింది. అయితే, ఇజ్రాయిన్యం ద్వీపకల్పం నుండి పూర్తిగా ఉపసంహరించుకునే వరకు బందీ పరిస్థితి ఉండదనే దాని మునుపటి వైఖరికి హమాస్ కట్టుబడి ఉంది. బుధవారం గాజాలో ఇజ్రాయిల్ దాడిలో 38 మంది మరణించారు.

రిపబ్లిక్ హిందుస్థాన్ తెలుగు దినపత్రిక

అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు పకడ్బందీగా చేపట్టాలి

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్

రిపబ్లిక్ హిందూస్థాన్,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి27: ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి సెర్ప్ సి.ఈ.ఓ. దివ్య దేవరాజన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి, పౌరసరఫరాల శాఖ అధికారులతో ఐ. కె. పి. ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు, యూనిక్ డిజేబులిటీ ఐ. డి. గుర్తింపు కార్డుల జారీ, దివ్యాంగులకు సదరం శిబిరాల నిర్వహణ, పరికరాలు సమకూర్చడం, మరణించినవృద్ధాప్య పింఛన్దారుల స్థానములు స్పౌజ్ లకు పింఛన్ మంజూరు, జాతీయ కుటుంబం ప్రయోజన పథకంలో అర్హులైన కుటుంబాలను గుర్తించడం, మహిళా సంఘాలకు పెట్రోల్ బంకుల నిర్వహణ, స్వయం సహాయక సంఘాలకు విద్యార్థుల ఏకరూప దుస్తులు తయారీకై కేటాయింపు, జిల్లా కేంద్రంలో మహిళ శక్తి భవన నిర్మాణం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా వరి ధాన్యం కొనుగోలు కొరకు ఐకెపి ఆధ్వర్యంలో రబీ ధాన్యం కొరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగుల కొరకు చేపట్టిన యూనిక్ డిజేబులిటీ ఐ. డి. గుర్తింపు కార్డుల కొరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. దివ్యాంగుల కొరకు సదరం శిబిరాలు ఏర్పాటు చేసి సహాయ ఉపకరణాలు అవసరం మేరకు సమకూర్చాలని తెలిపారు. ప్రస్తుతం పింఛన్ పొందుతున్న వయోవృద్ధులు మరణించినట్లయితే వారి స్పౌజ్ లకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా మహిళ సంఘాలకు పెట్రోలు బంక్ లు నిర్వహించేందుకు అవకాశం కల్పించి ప్రోత్సహించాలని తెలిపారు. మహిళ స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక స్వావలంబన లభించే విధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు ఏకరూప దుస్తులు తయారీ చేసేందుకు అవకాశం కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను పకడ్బందీగా అమలు చేస్తూ అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి పథకాల ఫలాలు అందే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు.జిల్లా కేంద్రంలోని సమీకఅత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రబీ మరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో భాగంగా ఐ.కె.పి. ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు కేటాయించేందుకు కార్యచరణ రూపొందిస్తున్నామని, ముందస్తుగా గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు జిల్లాకు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దివ్యాంగులకు యూనిక్ డిజేబులిటీ ఐడి కార్డులను జారీ చేసేందుకు, సదరం క్యాంపుల నిర్వహణ, పరికరాలు సమకూర్చడం కొరకు భవనాన్ని గుర్తించడం జరిగిందని, దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వృద్ధాప్య పింఛన్ పొందుతూ మరణించిన వారి కుటుంబంలో అర్హులైన వారికి పింఛన్ మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం క్రింద కుటుంబ పెద్ద మరణించినట్లయితే వారి కుటుంబ సభ్యులను గుర్తించి పథకం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళా సంఘాలకు ఏకరూప దుస్తులు కుట్టే కార్యక్రమాన్ని అప్పగించి వచ్చే జూన్ 12వ తేదీ పాఠశాలల ప్రారంభానికి ముందే ప్రతి పాఠశాలకు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లా కేంద్రంలో మహిళా శక్తి భవనం నిర్మాణం కొరకు అనువైన స్థలాన్ని గుర్తించి నిర్మాణం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, మహిళా సంఘాలలో ఎవరైనా సభ్యులు ప్రమాదవశాత్తు సాధారణ మరణం పొందినట్లయితే వారి కుటుంబానికి బీమా వర్తించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తరామ్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, గ్రామీణ అభివృద్ధి, పౌరసరఫరాల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

-మార్కెట్ కమిటీ చైర్మెన్ కుడ్మెత విశ్వనాథ్ రావ్

జైనూర్,మార్చి27రిపబ్లిక్ హిందూస్థాన్: చదువుకున్న యువత వ్యాపార రంగంలో రాణించాలని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథరావు,జైనూర్ పిఎసిఎస్ చైర్మన్ కొడప హన్ను పటేల్ అన్నారు. వారు గురువారం మండల కేంద్రంలో నూతన సోలంకిబట్టల దుకాణాన్ని నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ప్రభుత్వ ఉద్యోగాలె కాకుండా వ్యాపార రంగాల్లో ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా దుకాణా దారుడు నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్లు కుమ్ర శ్యామ్ రావ్, పద్మ శ్రీ గుస్సాడి బఅందం అధ్యక్షుడు కనక సుదర్శన్, రాయ్ సెంటర్ సర్మేడి ఆత్రం ఆనంద్ రావు, వైద్యాధికారి నాగర్గోజే అశోక్, నాయకులు పెందూర్ ప్రకాష్,కుమ్ర శంకర్,గణపత్,దుకాణదారుడు సోలంకి జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభవన్ కు వచ్చే జిల్లా ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

సెర్ప్ సి. ఈ. ఓ. దివ్య దేవరాజన్

జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి27: హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలకు సంబంధించి వచ్చే దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సెర్ప్ సి.ఈ.ఓ. దివ్య దేవరాజన్ అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెర్ప్ సి.ఈ.ఓ. మాట్లాడుతూ హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి వివిధ సమస్యలపై అర్జీలు సమర్పిస్తున్నారని, జిల్లా స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలు హైదరాబాద్ వరకు వస్తున్నాయని, ఆయా దరఖాస్తుల సంబంధిత జిల్లాలకు వచ్చిన దరఖాస్తులను పంపించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటిని పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం క్రింద వచ్చిన దరఖాస్తులపై విచారించి గ్రామపంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బందితో సమగ్ర విచారణ జరిపించి అర్హులైన వారికి పథకం అందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకఅత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఈ -డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతం, ప్రజావాణి విభాగం పర్యవేక్షకులు సునీల్, సమంత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

రిపబ్లిక్ హిందూస్థాన్,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి27: జాతీయ గ్రామీణ హామీ పథకం క్రింద జిల్లాలో చేపట్టిన సి. సి. రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనులు ఈ నెల 30వ తేదీలోగా పూర్తి చేసి ఎం. బి. రికార్డులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకఅత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, పంచాయతీరాజ్ ఈ.ఈ. ప్రభాకర్ లతో కలిసి జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగింపుకు 4 రోజులు మిగిలి ఉన్నందున జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో మంజూరైన సి. సి. రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు ఈ నెల 30వ తేదీలగా పూర్తిచేసి ఎం. బి. రికార్డులు సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా మంజూరైన పనులను పూర్తి చేసి ప్రజలకు ఉపయోగపడేలా నాణ్యత పాటించే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలను ఆచరించాలి

బంజారా దిక్ష గురు మహాయోగి శ్రీ ప్రేమసింగ్ మహరాజ్

రిపబ్లిక్ హిందూస్థాన్,సిర్పూర్(యు),27: శ్రీతపస్వీ బాలబ్రహ్మచారి శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి ఆదర్శప్రాయుడని ఆయన చూపిన బాటలోనడవాలని అనుసరించాలని బంజారా దీక్ష గురువు ప్రేమ్ సింగ్ మహారాజ్ అన్నారు. గురువారం సిర్పూర్ (యు) మండల కేంద్రంలో శ్రీ సంత్ తపస్వి రామారావ్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా సమాజం లో చెడు వ్యాసనాల కు దూరంగా ఉండేందుకు అధిక సంఖ్యలో యువత మాల ధరించి దీక్షలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. మండల కేంద్రంలో బంజారా ప్రజల సమ్మతం మేరకు రామారావు మహారాజ్ విగ్రహాన్ని పున్న ప్రతిష్టించడం జరిగిందని తెలిపారు. శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ అనుసరించిన సన్మార్గాన్ని బంజారా ప్రజలు ఎంచుకోవాలన్నారు. సన్మార్గంతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.ఇతరులతో మర్యాదగా మెలగాలని సూచించారు.బంజారా ప్రజలు, యువత చెడు వ్యాసనాలకు అలవాటు పడకుండా మంచి మార్గంలో నడవాలన్నారు.దొంగతనాలు చేయవద్దని,మత్తు పానీయాలకు దూరంగా ఉండాలన్నారు.పెళ్లిళ్లలో, శుభకార్యాలలో అధిక ఖర్చులు తగ్గించాలన్నారు.ఈ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం లో వివిధ మండలాల నుంచి అధిక సంఖ్యలో సేవాలాల్ దీక్ష చేపట్టిన భక్తులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు రాథోడ్ శంకర్ నాయక్, గుగ్లోత్ రవి నాయక్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు బాధవత్ శివప్రసాద్,ప్రధాన కార్యదర్శి జరుపుల తిరుపతి,ధర్మ ప్రచారక్ బాధవత్ ఇందులాల్,లావ్డ్యా దుప్ప నాయక్,అజ్మీరా బలరాం నాయక్, అజ్మీరా బాబురావ్,చౌహాన్ గునవంత్ రావ్, నూణావత్ గోవింద్,ఆడే లక్య నాయక్,రాథోడ్ రూపులాల్, జాదవ్ రవీందర్,జాదవ్ లోకేందర్, లారా మోహన్ అజ్మీరా తిరుపతి,జాటోత్ వస్రం కారోబారి చౌహాన్ దత్త నుర్సింగ్ సేవాలాల్, నరహరి రంజిత్, రవీందర్,చిరంజీవి,రాథోడ్ శేషరావ్,రాందాష్ నాయక్,ఎ,ఐ,బి,ఎస్,ఎస్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ రవీందర్ నాయక్,అడే ప్రేమకుమార్,జాధవ్ నాను, బానోత్ గోపాల్ నాయక్,జాధవ్ గునాజీ,జాధవ్ రామారావ్,జాధవ్ భీక్కులాల్,రాటోడ్ తిరుపతి, ఆబంర్సింగ్,తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీపనులను పరిశీలించిన ఎంపీడీవో

సిర్పూర్ (యు) మార్చి 27రిపబ్లిక్ హిందూస్థాన్: మండలంలోని పుల్లార గ్రామంలో ఉపాధి హామీ కూలీలు చేస్తున్న ఉపాధి హామీ పనులను గురువారం సిర్పూర్ (యు)ఎంపీడీవో కృష్ణారావు పరిశీలించారు. కూలీలు చేస్తున్న ఫారం పండ్ పనులను పరిశీలించారు. కూలీలు ఎండల తీవ్రత బట్టి ఉదయం పూటనే పనులు చేయాలని అన్నారు. ఈ నెల చివరి కల్లా వందరోజుల ఉపాధి హామీ పనులను పూర్తి చేయాలని ప్రతి కూలీకి ఉపాధి హామీ పని కల్పిస్తామని ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈజిఎస్ ఏపీవో కనకయ్య, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు పాల్గొన్నారు.

ఉట్నూర్ కోర్టుఅసోసియేషన్ అధ్యక్షునిగా బాపురెడ్డి

రిపబ్లిక్ హిందూస్థాన్,ఉట్నూర్ 27: ఉట్నూర్ జూనియర్ మున్సిఫ్ కోర్ట్ నూతన ఎన్నికలు గురువారం స్థానిక కోర్టు అవరణలో నిర్వహించారు. నూతన కమిటీ అధ్యక్షుడు బాపురెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జైవంత్ రావ్, ఉపాధ్యకుడు బానోత్ జగన్, కోశాధికారి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ చీమ నాయక్, స్పోర్ట్స్ సెక్రటరీ తిరుపతి, కార్యవర్గ సభ్యులుగా వసంత్ రావ్, రామారావుగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు అధికారిగా అశోక్ వ్యవహరించారు. అనంతరం నూతన అధ్యక్షుడు బాపు రెడ్డి మాట్లాడుతూ.. న్యాయవాదుల సమస్యల సాధనకు తనవంతుగా కృషి చేస్తున్నారన్నారు.

స్కూల్ విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ

రిపబ్లిక్ హిందూస్థాన్తాండూర్: కాంగ్రెస్ పార్టీ యువనాయకులు నిచ్చకొల వంశీ కృష్ణ ఆద్వర్యం లో క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. విద్యార్థులకు క్రీడల వలన మానసిక దృఢత్వం, పోటీతత్వం అలవరుస్తుందని తెలిపారు. భవిష్యత్ లో విద్యార్థులు క్రీడల్లో రాణించి పాఠశాల కి మంచి పేరు తీసుకురా వాలని ఆకాంక్షించారు. క్రీడాభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంశీకృష్ణ యువసేన నాయకులు తాళ్ళపల్లి సాయిప్రవీన్,శ్రీకాంత్, పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

రిపబ్లిక్ హిందూస్థాన్,తాండూర్ 27: నకిలీ పత్తి విత్తనాలను అమ్మిన, కొనుగోలు చేసిన చర్యలు తప్పవని తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ అన్నారు. మండలంలోని చంద్రపల్లి గ్రామంలో గురువారం నకిలీ పత్తి విత్తనాలపై రైతులకు పోలీసులు అవగాహన సమావేశం నిర్వహించారు. నకిలీ విత్తనాలు వాడడం వల్ల భూమి యొక్క సారవంతం కోల్పోయి రానున్న రోజుల్లో పంట దిగుబడి తగ్గుతుందని, పర్యావరణంపై ప్రభావం పడుతుందన్నారు. నకిలీ విత్తనాలు అమ్మిన, కొనుగోలు చేసిన ఎవరికైనా తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి వివరాలను గోప్యం ఉంచుతామని పేర్కొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయాలని గంగాధరలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

చొప్పదండి ని.వ మార్చి 27: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే పాదయాత్రను విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రంలోని ప్రజా కార్యాలయంలోజై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గంగాధర మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాలనలో ప్రశ్నార్థకంగా మారిన రాజ్యాంగ పరిరక్షణ కోసం అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏడాది కాలం పాటు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలోని ప్రతి గడపను తడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పాదయాత్రను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గంలో ఏప్రిల్ నెల మొదటి వారంలో నిర్వహిస్తున్న పాదయాత్రలో చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొంటారని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాలు ఎస్సీ, బీసీ, మైనార్టీ మహిళ,ఎస్టి,యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాగిరపు శ్రీనివాస్ రెడ్డి,రామిడి రాజిరెడ్డి,సత్తు కనుకయ్య, కొల్లిపాక స్వామి, దోర్నాల శ్రీనివాసరెడ్డి, వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దికొండ మధు, పెంచాల చందు, గరికంటి కరుణాకర్, బొడ్డు మహేష్, ముచ్చ శంకరయ్య, దూలం వీరేశం గౌడ్, నాయకులు తాళ్ళ శ్రీనివాస్, రాచమల్ల భాస్కర్, గుజ్జుల బాపురెడ్డి, రేండ్ల శ్రీనివాస్, చిప్ప చక్రపాణి, గంగాధర సుదర్శన్, పోత్తూరి ప్రభాకర్, అంజయ్య, వేముల అంజి,ముద్దం నగేష్, ఆనంద్,సాయి గౌడ్,రాజేశం, మ్యాక వినోద్,కరిం, మంత్రి మహేందర్,కుమార్,తదితరులు పాల్గొన్నారు.

ఈప్పపూవు లడ్డు తయారు చేయండి

గిరిజన మహిళలకు ఉపాధి మార్కెట్ సౌకర్యం కల్పిస్తాము.

పీడి డిఆర్డిఓ రాథోడ్ రవీందర్

రిపబ్లిక్ హిందూస్థాన్,ఆదిలాబాద్ జిల్లా 27: ఆదిలాబాద్ జిల్లా నార్నూరు మండలంలోనిమారుమూల గ్రామం ఖైర్‌ధాట్వ గిరిజన మహిళా సంఘాల సభ్యులు ఈప్పపూవు లడ్డు యూనిట్ పెట్టుకొని ఈప్పపూవు లడ్డును తయారు చేస్తున్న విధానాన్ని చూడడానికి గురువారం డిఆర్డిఓవో పిడి రాథోడ్ రవీందర్ జిల్లా పరిషత్ డిప్యూటీ సి ఓ రాథోడ్ రాజేశ్వర్ నీతి ఆయోగ్ అధికారి రాహుల్ ఖైర్‌ధాట్వ గ్రామంలో ఈప్పపూవు లడ్డు తయారు చేస్తున్న సంఘలను పరిశీలించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోహన్ లడ్డు తయారీతో నార్నూర్ మండలంలోని మారుమూల గ్రామాలలో నివసిస్తున్న గిరిజన మహిళా సంఘాలకు మంచి ఉపాధి పొందవచ్చని మోహ లడ్డు అనేది ఒక సహజ వనరుగా లభిస్తుందని . అడవిలో సహజ సిద్ధంగా చెట్టుకు కాసిన ఇప్పపువ్వును తీసుకువచ్చి ఎండబెట్టి ఆ తర్వాత ఈ మొహాలు లడ్డు తయారీలో బెల్లము లవంగాలు ఇలాయిచీ లాంగ్ కాజు కిస్మిస్ సుగంధ ద్రవ్యాలు తో మొహా లడ్డు తయారు చేస్తున్న పద్ధతిని చూసి గిరిజన మహిళలకు వారు అభినందించారు. రాబోయే రోజులలో ఈ మోహ లడ్డులకు భారీగా డిమాండ్ పెరుగుతుందని. ఆ డిమాండ్ నిదృష్టిలో పెట్టుకొని నార్నూర్ మండలానికి మోహ లడ్డు తయారు చేసే మండలం గా పేరు తీసుకురావాలని గిరిజన మహిళలను కోరారు. ఈప్పపూవు లడ్డు తయారీ యూనిట్ ని పరిశీలించిన వారిలో డి,ఆర్,డి ఎ ఫైనాన్స్ డిపిఎం బానోతు నరేందర్ ఫామ్ ఏపిఎం రాపెల్లి స్వామి, నార్నూర్ ఏపీఎం మైసా రమేష్, ఈప్పపూవు లడ్డు తయారు చేస్తున్న,మహిళలు సిసి కామ్లె సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

- రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డీ.ఎన్.లోకేష్ కుమార్

పెద్దపల్లి ప్రతినిధి:సెర్ఫ్ క్రింద నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డీ.ఎన్.లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డీ.ఎన్.లోకేష్ కుమార్ సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి.దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డీ.ఎన్.లోకేష్ కుమార్ మాట్లాడుతూ, యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33% ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదన లు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకేపి లకు బదిలీ చేయాలని, అదనపు వారి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళ సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమిషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీని పై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమిషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ప్రతి మండలంలో గోదాముల నిర్మాణానికి సంకల్పించారని, ప్రస్తుతం ఏ మండలాల్లో గోడౌన్లు లేవు గుర్తించి అక్కడ మహిళా సంఘాల ద్వారా గోడౌన్ నిర్మించేందుకు గల అవకాశా లను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ , సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రివ్యూ నిర్వహించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నూతన దరఖాస్తులలో రీన్యూవల్స్ కు ప్రాధాన్యతగా షెడ్యూల్ చేయాలని అన్నారు. నిర్ధారణ క్యాంపు ల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమై న సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. 3 నెలలు ఫించన్ తీసుకొని లబ్దిదారుల వలస వెళ్లినట్లు షిష్టం నమోదు చేస్తుందని అన్నారు. ప్రస్తుతం మన దగ్గర 2 లక్షల 55 వేల 262 లబ్దిదారుల వలస వెళ్లినట్లు ఉందని, ఈ వివరాలను అధికారులు రివ్యూ చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని , జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు రివ్యూ చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు. స్వశక్తి మహిళ సంఘాల ద్వారా నృష్టించబడిన స్విచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్లౌజ్, పెటికోట్ కుట్టడం వంటి ఆర్డర్ తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళల చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న చిన్న హోటల్స్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. గ్రామీణ సెల్ఫ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు కు అనువైన స్థలాల ఎంపిక చేయాలని , అనువైన స్థలం ఎంపిక చేసిన వెంటనే ఎన్.ఆర్.ఐ.టి నుంచి 50 లక్షల రూపాయల గ్రాంట్ వస్తుందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు 10 లక్షల ప్రమాద బీమా, 2 లక్షల సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రివ్యూ నిర్వహించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లాలో సుల్తానాబా ద్, మంథని రహదారి వద్ద మహిళా సంఘాలచే పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలిస్తున్నామని, త్వరలోనే స్థల ఎంపిక చేసి సంబంధిత ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆర్ సెటి ట్రైనింగ్ సెంటర్ త్వరగా ఏర్పాటు చేయాలని,లోన్ బీమా,ప్రమాద బీమా క్లెయిమ్స్ తొందరగా పంపించాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ ఎం. కాళిందిని, అడిషనల్ డి ఆర్ డి ఓ రవికుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ హక్కుల పరిరక్షణ పోరాట వేదిక ఏర్పాటు

పెద్దపల్లి ప్రతినిధి:ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదికను ఏర్పాటు చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముడిమడుగుల మల్లన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు ప్రజా సంఘాలు, ,రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని వేదిక కన్వీనర్లను నియామకం చేసుకున్నారు. ఇందులో ముడిమడుగుల మల్లన్న, మర్రి వెంకట స్వామి, తాళ్లపల్లి లక్ష్మణ్, వెంకట మల్లయ్య, రాజమల్లయ్య, రామిళ్ల బాపు, జిన్నాం ప్రసాద్,లెనిన్, బాలసాని రాజయ్య, దండు అంజన్న, బాపన్న, సతీష్, కొయ్యడ సృజన్,గుమ్మడి కొమురయ్య, శ్రీపతి రాజగోపాల్, టి.రత్నకుమార్, కె.విశ్వనాథ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క నారాయణరావు మాట్లాడు తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అటవీ సంపదను కట్టబెట్టే ప్రయత్నం చేస్తోంద ని,దీనివల్ల ఆదివాసీలపై దాడులు, హత్యలు,అత్యాచారాలు పెరుగుతు న్నాయని వారు ఆరోపించారు. ఏప్రిల్ 20న కరీంనగర్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు జూపాక శ్రీనివాస్, గుమ్మడి వెంకన్న,పొన్నం రాజమల్లన్న, బొడ్డుపల్లి రవి, పులిపాక రవీందర్, వెళ్తురు సదానందం, నారా వినోద్, రెడ్డి రాజుల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్కా రాంచందర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

తాండూర్: పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఎల్కా రాంచందర్ అన్నారు. తాండూర్ ఐబీ లోని బీఆర్ఎస్ నాయకులు ఎల్కా రాంచదర్ ఆధ్వర్యంలో ఐబీ మసీద్ వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా ఎల్కా రాంచందర్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బోడ సతీష్,దత్తత్రేయరావు,చంద్రశేఖర్, సత్యనారాయణ, చింటూ, తిరుపతి, డా. కుమార్, గట్టయ్య, అబూసా ద్, ఇక్బాల్, రవూఫ్, అతేర్, లతీఫ్ లు తదితరులు పాల్గొన్నారు.

మారుమూల ప్రాంతాలకు రోడ్ల మంజూరు

- కాంగ్రెస్ జిల్లా నేత అనిల్ గౌడ్ చొరవే కారణం

- హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజానీకం

రిపబ్లిక్ హిందూస్థాన్,తిర్యాణి 27: కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అనిల్ గౌడ్ ప్రత్యేక చొరవతో తిర్యాణి మండలంలోని మారుమూల ప్రాంతాలకు మహర్ధశ పట్టుకోనుంది. అత్యంత మారుమూల ప్రాంతాలైన గుండాల, రొంపల్లి, తదితర గ్రామాలతో పాటు మండల కేంద్రానికి రోడ్లు మంజూరు కావడం ఇందుకు ప్రధాన కారణం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా ఆయా గ్రామాలకు కొత్త రోడ్లు మంజూరయ్యాయి. దీంతో గత కొన్ని సంవత్సరాలుగా రోడ్ల కోసం నిరీక్షిస్తున్న మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు తీపిక కబురు అందించినట్లయింది. రోడ్లు పూర్తయితే రవాణా సౌకర్యాలు మెరుగు పడడమే కాకుండా ప్రయాణానికి అనుకూలంగా ఉంటాయని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. అదేవిధంగా మండల రూపురేఖలు మారతారని భావిస్తున్నారు. ముఖ్యంగా తిర్యాణి మండల కేంద్రం నుండి గుండాల రోడ్డు ద్వారా దండపెల్లి లక్షెట్టిపేట్, జగిత్యాల, కరీంనగర్, లాంటి పట్టణాలను త్వరగా చేరుకునే అవకాశం ఉంటుంది దీంతో మండలంలోని ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్లకు సంబంధించి అతి త్వరలో టెండర్లు నిర్వహించనున్నట్లు సమాచారం. అనంతరం వెంటనే పనులు ప్రారంభం అవుతాయనే వార్తలు వెలువడుతుండడంతో మండల ప్రజల్లో ఎనలేని ఆనందం వెల్లివిరుస్తోంది. ఈ నేపథ్యంలోనే జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ గౌడ్ కు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నారు. మంజూరైన రోడ్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలని కోరుతున్నారు.

నాయి బ్రాహ్మణులకు మద్దతుగా తీన్మార్ మల్లన్న టీం దీక్షలు

జయశంకర్ భూపాలపల్లి, మార్చ్ 27: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గత ఆరు రోజుల నుండి నాయి బ్రాహ్మణులు భూపాలపల్లి టౌన్ లో కార్పొరేట్ సంస్థ అయిన పింక్ అండ్ బ్లూ భూపాలపల్లిలో స్థాపన చేస్తున్నందున గత భూపాలపల్లి నిర్మాణం నుండి సెలూన్ షాపులు పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్న సామాన్య మధ్య తరగతి బీసీ నాయి బ్రాహ్మణులు ఈ కార్పొరేట్ సంస్థ భూపాలపల్లిలో నిర్మాణం అయితే మేము రోడ్డున పడతామని రిలే నిరాహార దీక్షలు చేస్తూ ఆ యొక్క సంస్థ కు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ గారికి స్థానిక ఎమ్మెల్యే గారికి మున్సిపల్ కమిషనర్ గారికి నాయి బ్రాహ్మణులు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది పేద నాయి బ్రాహ్మణ మంగలి బీసీ ప్రజల పొట్ట కొట్టి ఈ కార్పొరేట్ వ్యవస్థను అయినా తీన్మార్ మల్లన్న టీం అడ్డుకుంటుంది ఎంతోమంది మంగలి కులవృత్తిని నమ్ముకుని భూపాలపల్లి లో జీవనం సాగిస్తున్నారు వారి భవిష్యత్తు నాశనం చేయాలని ఈ కార్పొరేట్ వ్యవస్థ వల్ల వారు కుటుంబాలు రోడ్డున పడతారు కనుక వారికి ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని తీన్మార్ మల్లన్న టీం డిమాండ్ చేయడం జరిగింది